సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 27, ఫిబ్రవరి 2024 పేజీలు - 8

# ప్రజావాణీలో 46ధరఖాస్తులు స్వీకరణ



భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణీ కార్యక్రమములో జిల్లా నలు మూలల నుండి ప్రజల నుండి 46 ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్బంగా అధికారులు మాట్లాడుతు ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిశీలించి, ప్రజలకు తగిన న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమములో చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి శేఖర్‌రెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి, జిల్లా గ్రామీణాబివృద్ధి అధికారి కృష్ణన్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ జయశ్రీ, కలెక్టరేట్ పరిపిలన అధికారి జగన్మోహన్ ప్రసాద్, కలెక్టరేట్ సూపరిండెంట్ రామ్మూర్తి వివిధ శాఖల అధికారులు పాల్గోన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి





**నల్గొండ జిల్లా బ్యూరో**

సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో టాస్క్ టిఎఫ్ఎంసి, జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగం పెరిగిపోతున్న తరుణంలో నల్గొండ జిల్లా కేంద్రంలో తెలంగాణలోనే ఎక్కడ లేని విధంగా పెద్ద ఎత్తున సుమారు 13000 మందికి ఉద్యోగాలు కల్పించేలా 127 కంపెనీలను తీసుకువచ్చి నిరుద్యోగ యువతకి ఉపాధి కల్పించే జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతీక్ ఫౌండేషన్, సుభద్ర ఫౌండేషన్‌ల ద్వారా గతంలో జిల్లాలో 18,410 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి 3 లక్షల నుండి 15 లక్షల వరకు వేతనాలు ఇప్పించామని అంతేకాక జేఎన్టీయూలో జాబ్‌మేళా నిర్వహించి 10000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు మంత్రి తెలిపారు. అంతకు ముందు మంత్రి మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఎగ్జామినేషన్ బ్రాంచ్, స్పోర్ట్స్ కాంప్లెక్స్, అంపి థియేటర్, ఇంజనీరింగ్ మరియు టెక్నాలజీ నూతన భవనాలను ప్రారంభించారు. ఎస్పీ చందనా దీప్తి మాట్లాడుతూ యువతకు మెగా జాబ్ మేళా ఒక మంచి అవకాశం అన్నారు. టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా మాట్లాడుతూ 127 కంపెనీలతో అతిపెద్ద జాబ్‌మేళాను మహాత్మాగాంధీ యూనివ ర్సిటీలో నిర్వహిస్తున్నామని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కేశవ్ పాటిల్, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, విశ్వవిద్యాలయం ఉపకులపతి సిహెచ్ గోపాల్ రెడ్డి, టిఎఫ్ఎంసి, సీఈఓ సత్యనారాయణ, ప్రతీక్ ఫౌండేషన్ సీఈఓ గోనారెడ్డి, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ రమేష్ గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు.

# పోలీసు గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ చందన దీప్తి

## ప్రజా సమస్యల పరిష్కారిని కృషి

## బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి

**నల్గొండ జిల్లా బ్యూరో**



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవన్‌డేలో భాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 40 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ రోజు వచ్చిన ఫిర్యాదులు భూ సమస్యలు, భార్యభర్తల మధ్య విభే. దాలు, ఫైనాన్స్ సమస్యల పైన ఫిర్యాదుల రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఫిర్యాదు దారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

8లో

# పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధమవుతున్న ప్రధాన పార్టీలు


## నల్గొండ లోక్‌సభ ఎన్నికల్లో త్రిముఖ పోటీ....???

## విజయం సాధించిన ఉత్సాహంతో అధికార కాంగ్రెస్

## దూకుడు తగ్గిన బీఆర్ఎస్, బీజేపీ

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

మార్చి నెల 2వ వారంలో లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువ డుతుందని కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొనడంతో ఉమ్మడి నల్గొం డ జిల్లాలో అభ్యర్థుల ఎంపిక హడా వుడి మొదలైంది. ఉమ్మడి జిల్లాలో రోజురోజుకు లోక్‌సభ ఎన్నికల హీట్ ఎక్కు తుంది. అన్ని ప్రధాన పార్టీలు సమరానికి సన్నదమవుతున్నాయి. ముఖ్యంగా నల్గొండ, భువనగిరి పార్లమెంట్ స్థానాల్లో ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపిక విషయంలో కసరత్తులు చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి ఉత్సాహంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల పేర్లను త్వరలోనే ప్రకటించి ముందుకు సాగే వ్యూహరచనలో ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ కూడా బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపాలని వ్యూహరచన చేస్తున్నారు. సీనియర్లను రంగంలోకి దింపాలా లేదా యువతకు టికెట్ ఇచ్చి రంగంలోకి దించాలనే యోచనలో కమలం పార్టీ ఉన్నట్లు తెలుస్తుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని రెండు లోక్‌సభ స్థానాలపై ప్రధాన పార్టీలు దృష్టి సారించాయి. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలో విజయం సాధించి ఉత్సాహంగా ఉన్న కాంగ్రెస్ అదే ఊపులో నల్గొండ భువనగిరి పార్లమెంట్ ఎన్నికలో విజయం సాధిస్తామని త్వరలోనే అభ్యర్థులను ప్రకటిస్తున్నామని పేర్కొంటున్నారు.



కాంగ్రెస్‌కు నల్గొండ, భువనగిరి గత ఎన్నికల్లో కూడా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు గెలుపొందిన విషయం తెలిసిందే తిరిగి సిట్టింగ్ స్థానాలైన రెండు పార్లమెంట్ స్థానాలను తిరిగి దక్కించుకోవాలని ఉత్సాహంతో ఉన్నారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ కూడా నల్గొండ, భువనగిరి పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను రంగంలో దించేందుకు కసరత్తు చేస్తున్నారు. నల్గొండ నుండి మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా అమిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సోదరుడు కంచర్ల రామకృష్ణరెడ్డి, తేరా చిన్నపరెడ్డి, చాడ కిషన్‌రెడ్డి, రంగంలో ఉండగా, భువనగిరి నుండి జిట్ట బాలక్రిష్ణరెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి, బూడిద భిక్షమయ్యగౌడ్ తదితరులు పోటీలో ఉన్నట్లు తెలుస్తుంది.

మిగతా 2లో

# నాగార్జునసాగర్ రిజర్వాయర్లో ఇక పై రింగు అలవి వలలు నిషేదం

## మత్స్య కార్మికుల సంఘం అధ్యక్షులు కారె రమణ





నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ ః నాగార్జునా సాగర్ జలాశయంలో ఇంకపై రింగు, అలివి వలలు నిషేదం అంటున్న మత్స్యకారులు సాగర్ జలాశాయం పరిసర ప్రాంతాల్లో చేపలవేట చేస్తున్న సంఘాల అధ్యక్షులు కార్యదర్శులతో నాగార్జునసాగర్‌లో సోమవారం నాడు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రింగు, అలివి వలలతో చేపట వేట కొనసాగించ కూడదని సమీ పంలో ఉన్న సంఘాల నాయకులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సాగర్ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కారే రమణ ఆధ్వర్యంలో పైలన్ కమ్యునిటీ హాల్‌లో సమావేశం నిర్వహించారు. అధ్య క్షులు రమణ మాట్లాడుతూ రింగు వలలతో చేపలవేట చేయడం వలన జలాశ యంలో 40 అడుగుల లోతులో ఉన్న మత్స్య సంపదను ఒకేసారి ఖాళీ చేస్తుందని రింగు అలివి సముద్రంలోనే 60 రోజుల్లోనే చేపలు లేకుండా ఖాళీ చేసిందని అన్నారు. ఇకపై నాగార్జునాసాగర్ జలాశయం పరిసర ప్రాంతాల్లో నిషేదం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కందాల తాతారావు, డైరెక్టర్లు విషయ్ పుష్పాటి శియ యేసు సంఘం నాయకులు అప్పారావు నాగరాజు దేవుడు నూకరాజు బంగారి సత్య రావు అప్పారావు శ్రీను రమణ అప్పలరాజు కోదండరావు సత్యారావు మళ్లీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు సిద్దమవుతున్న ప్రధాన పార్టీలు

(మొదటిపేజీ తరువాయి)

అదేవిధంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఈ సారి ఎలాగైనా సత్తా చాటాలని నల్గొండ, భువనగిరి పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకొని తీరుతామని ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారు. భువనగిరి నుండి బిజెపి అభ్యర్థిగా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, వెదిరె శ్రీరాం, డాక్టర్ గొంగిడి మనోహర్ రెడ్డి, పి.వి. శ్యాంసుందర్ రావు, అదేవిధంగా నల్గొండ పార్లమెంట్ నుండి సీనియర్ నేత గోలి మధుసూదన్ రెడ్డి, ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, గార్లపాటి జితెందర్ కుమార్‌లు పోటీకి సిద్దమవుతున్నారు. అదేవిధంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన పిల్లి రామరాజు ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ నుండి పోటీచేసి ఓట్లను రాబట్టారని అందుకు రామరాజును బీజేపీలో చేర్చుకోని టికెట్ ఇస్తే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అయినందున గెలుపొందుతాడని ఆ పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీ నల్గొండ పార్లమెంట్ నుండి సీనియర్ నేత కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డి పోటీ పడుతుండగా అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇవ్వకుండా పార్లమెంట్ ఎన్నికల్లో టికెట్ ఇస్తామని అదిష్టానం హామీ ఇచ్చిన మేరకు సూర్యాపేటకు చెందిన పటేల్ రమేష్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కుమార్తె శ్రీనిధి రెడ్డి పోటీలో నిలిచేందుకు సిద్దమవుతున్నారు. అదేవిధంగా భువనగిరి పార్లమెంట్ నుండి చామల కిరణ్ కుమార్, మంత్రి కోమటిరెడ్డి సోదరుని కుమారుడు డాక్టర్ సూర్యపవన్‌రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డిలు టికెట్ కోసం తీవ్రంగా పోటీపడుతున్నారు. ఉమ్మడి జిల్లాలోని పార్లమెంట్ అభ్యర్థులు ఎవరనేది మరో వారం, పది రోజుల్లో ప్రధాన పార్టీలు ప్రకటించే అవకాశాలు లేకపోలేదు. ఉమ్మడి జిల్లాలో బలమైన అభ్యర్థులను ఢీకొనేందుకు కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించినట్లు తెలుస్తుంది. రాష్ట్ర ఇంచార్జ్ సునిల్ కనుగోలు బృందం సర్వేల ప్రకారమే కాంగ్రెస్ అభ్యర్థులను ఎన్నిక చేసే అవకాశం కనిపిస్తుంది. ఏదేమైనప్పటికీ ఉమ్మడి నల్గొండ జిల్లాలోని రెండు సిట్టింగ్ పార్లమెంట్ స్థానాలను దక్కించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతుంది. అసెంబ్లీలో ఓటమిపాలైన బీఆర్ఎస్ పార్లమెంట్ఎన్నికల్లోనైనా రెండు స్థానాల నుంచి సత్తా చాటుకోవాలని ప్రయత్నిస్తోంది. రాష్టంలో రాబోయేది బీజేపీ సర్కారే అని నల్గొండ భువనగిరి పార్లమెంట్ స్థానాల్లో మోడీ చరిష్మాతో గెలుపొందుతామనే ధీమాతో బీజేపీ నాయకులు ఇప్పటికే సంకల్పయాత్ర చేపట్టిన విషయం తెలిసిందే.

# వందేళ్ల నల్గొండ ఆర్యసమాజ్

## మార్చి 1వ తేదీ నుండి శత జయంతి ఉత్సవాలు

నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : దేశంలో అనేక సంఘ సంస్కరణలు ఆర్యసమాజ్ కేంద్రంగా అమలయ్యాయి. తద్వారా సాధారణ ప్రజల్లోనూ మూఢనమ్మకాలు, అసాంఘిక కట్టుబాట్లపై ఆర్యసమాజ్ కేంద్రంగా పలు ఉద్యమాలను నిర్వహిం చారు. ఆర్యసమాజాన్ని 10 ఏప్రిల్ 1875న, బొంబాయి (ముంబాయి)లో మహర్షి స్వామి దయానంద సరస్వతి స్థాపించారు. హిందూ ధర్మాన్ని అన్ని మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా, వేదాలకు దగ్గరగా తీసుకెళ్ళడమే ఆర్యసమాజం ముఖ్య ఉద్దేశ్యం. ముంబాయిలో ప్రారంభమైన సుమారు 50 ఏళ్ల అనంతరం, నల్లగొండ పట్టణంలో 1924లో ఆర్యసమాజాన్ని షేర్ బంగ్లాలో ప్రారంభించారు. నల్లగొం డలో జరిగిన నిజాం విముక్తిపోరాటంలో ఆర్య సమాజ్ ముందు వరసలో నిలిచింది. జిల్లాలోని ప్రముఖ కమ్యూనిస్టు యోధులైన ధర్మ బిక్షం కూడా ఆర్యసమాజ్ బాధ్యు లుగా ఉన్నారు. అయితే, ఇంతటి ఘనమైన సంఘ సంస్కరణ, సమాజ పరివర్తన, హిందూ ధర్మ రక్షణలో అత్యంత కీలక పాత్ర వహించిన ఆర్య సమాజం విగ్రహారా ధన, మూర్ఖపు మతాచారాలు, కుల, లింగ, భేదాలను తీవ్రంగా వ్యతిరేకించింది. అందరూ వేదాలు చదవాలని, ఆడవాళ్ళు కూడా మగవాళ్ళతో సమానంగా చదువు కోవాలని పాఠశాలలు ఏర్పాటు చేశాయి. మొట్టమొదటి 'స్వదేశీ' పదాన్ని వాడింది ఆర్య సమాజమే. కుల దురాచారాలను వ్యతిరేకించే వారంతా కూడా అప్పట్లో ఆర్య సమాజాన్ని సమర్ధించారు. కొమర్రాజు కోటేశ్వరరావు నల్లగొండలో ఆర్య సమా జాన్ని నడిపించడంలో గొప్ప పాత్ర పోషించారు. ఆర్య సమాజం షేర్ బంగ్లాలో ఉండేది. నల్లగొండ వాస్తవ్యులు బలిజ బొంతయ్యని హరిద్వార్ పంపి సంస్కృతం, వేదాలు చదివించి పండిత భద్రదేవ్‌గా నల్లగొండలో ఆర్య సమాజ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను అప్పగించారు. 1922లోనే గ్రంథాలయం కూడా స్థాపించి పుస్తక పఠనానికి అవకాశం కల్పించారు. ఆడపిల్లలకు స్కూల్ నడిచేది. వాళ్ళక్కడ చదువుతో పాటు కర్రసాము, కత్తి సాము కూడా నేర్పేవారు. పండిత భద్రదేవ్, మాత వేదవతిలు కలిసి అనేక కార్యక్రమాలు చేసినారు. 1938లో ఆల్ ఇండియా ఆర్య సమాజ్ మీటింగ్ నల్లగొండలో పెద్ద ఎత్తున నిర్వహించారు. 1965లో బాలికల పాఠశాల కోసం చందాలు కలెక్ట్ చేసి (1943లో రామగిరిలో పులిజాల రంగారావు దగ్గర కొన్నభూమిలో) గదులు కట్టించారు. మొదట కట్టినవి గవర్నమెంట్ బాయ్స్ హైస్కూల్‌కి ఇచ్చారు. తరువాత కట్టినవి గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్‌కి ఇచ్చారు. నల్లగొండ పట్టణానానికి చెందిన దివంగత దోమలపల్లి యాదగిరి రావు ఆర్యసమాజనికి,ఆర్య సమాజం ఆధ్వర్యంలో పేదలకు విద్య నందిం చేందుకు గాను ఈ కొనుగోలు చేసిన భూదానం చేశారు. అదే భూమిలో నల్లగొండకు మేధావులనందించిన రామగిరి బాలుర, బాలికల పాఠశాలలను ఏర్పాటు చేశారు. వెంకట నారాయణ ప్రెసిడెంట్‌గా ఉండగా రామగిరిలో ఆర్య సమాజం మందిరం నిర్మితమైనది. శ్రీ విశ్వామిత్ర, మాతల ఆధ్వర్యంలో పెండ్లిడ్లు, ఉపనయనాలు, సమావేశాలు, సత్సంగాల నిర్వహణ ప్రారంభమైనది. ఆ తరువాత బీద పిల్లలకు 5వ తరగతి దాకా పాఠశాల, కరాటే, వారం వారం యజ్ఞం, సమా వేశాలు నిరంతరం జరిగేవి. ఫ్యూడల్ పాలనను వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం లోనూ ఆర్య సమాజం పాత్ర కీలక పాత్రనే పోషించింది. ఒక వైపు మత మార్పిడిలను కట్టడి చేస్తూనే మరోవైపు సాంఘిక దురాచారలను రూపు మాపడంలోనూ ఆర్య సమాజం కృషి చేసింది. నల్లగొండలో ప్రతి దసరాకు షేర్ బంగ్లా ఆర్య సమాజం నుండి రామగిరి ఆర్య సమాజం మందిరం దాకా ఒక నగర ప్రముఖుడిని గుర్రంపై ఆసీనులు చేయించి శోభాయాత్ర నిర్వహిస్తారు. అదొక గొప్ప వేడుకగా నిలిచింది. నల్గొండ ఆర్యసమాజ్ శాత జయంతి ఉత్సవాలను మార్చి 1,2,3 తేదీలలో అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా స్వామి రాందేవ్ బాబాహాజరుకానున్నారు. ఇదే సందర్భాన్ని పురస్కరించుకుని ఆర్య సమాజం వ్యవస్థాపకుడు మహర్షి దయానంద సరస్వతి ద్విశత జన్మ జయంతి వేడుకలను నిర్వహించనున్నారు. మహాసభల ప్రారంభం రోజున 200 కుండాలలతో జరుప తలపెట్టిన చారిత్రాత్మక మైన మహా యజ్ఞం లో స్వామీ ప్రణావానంద సరస్వతి పాల్గొననున్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన పొట్టోళ్ల శ్యామ్ గౌడ్



బీబీనగర్, మేజర్,న్యూస్ః మండలంలోని భట్టుగూడెం పరిధి పాల్వాయిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభం కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,కాంగ్రెస్ నాయకులు అంబేపు బాలరాజు,పాల్వాయి మీనా రెడ్డి,రామసాని నివాస్ రెడ్డి,జనార్ధన్ రెడ్డి,బాతుక మధు యాదవ్,మహేందర్ రెడ్డి,ఉపేందర్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నా చిరకాల స్వప్నం నేరవేరినది

## – గీస ఆనంద్



భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ ః భువనగిరి పట్టణంలో చత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ ప్రతిష్ట చేయాలని తాను కన్న కళ నేటితో నేరవేరినదని హిందూహిని కార్యకర్త అయిన గీస ఆనంద్ తెల్పారు. ఈ సందర్భంగా గీస ఆనంద్ చత్రపతి శివాజీ విగ్రహంను భువనగిరి పట్టణంలో ఏర్పాటు చేయాలని అందుకు చేయాల్సిన అన్ని పనులను గత కోన్ని సంవత్సరాలుగా శ్రమిచ్చినాన్నని,అందుకు ఫలితమే సోమ వారం అన్ని పనులు ముగించుకుని ,ప్రారంబోత్సవానికి నోచుకున్న సందర్భంగా తాను కన్న కళ నేరవేరిట్లైయినదని అన్నారు. అందుకు సహకరించిన వారందరికి పేరే పేరున ధన్యవాధంలు తెల్పారు. రాబోయో రోజుల్లో ప్రతి గ్రామములో చత్రపతి శావాజీ విగ్రహలను ఏర్పాటు చేయుటకు ముందుకు సాగుతానని తెల్పారు.

# "నల్లబంగారం"ను తరలించుకుపోతున్న మట్టి మాఫీయాగాళ్లు

## ★ అధికారుల కన్నుసన్నలలో

## ★ ఏలాంటి అనుమతులు ఉండవు-అర్ధరాత్రులలోనే తరలింపు

## ★ బిజెపి రాష్ట్ర నాయకులు : పిట్టల ఆశోక్

భువనగిరి(మూటకొండూరు) మేజర్‌న్యూస్ఃఏలాంటి అనుమతులు లేకుండ ఇష్టా రాజ్యాంగ, ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయిల్టీని చెల్లించకుండ సోమ్ము చేసుకుం టున్న మట్టి మాఫీయాగాళ్లు.అందుకు వారికి సహకరిస్తున్న అధికాఉలు అంటు సోమవారం జరిగిన ప్రజావాణీలో బిజెపి రాష్ట్ర నాయకులు పిట్టల ఆశోక్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చి మాటలాడుతు మూటకొండూరు మండల కేంద్రంలోని పెద్ద చెరువులోని సారవంతమైన నల్ల మట్టిని ఇటివల కాలంలో కొంత మంది మట్టి మాఫీ యాగాళ్లు అధికాఉలకు సమాచారంలేకుండ ఇష్టారీతిలో పెద్ద పెద్ద గుంతలు చేసి మట్టిని తరలించుకుపోయారని తెల్పారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయిల్టీ కూడ చెల్లించపోవడంతో ప్రభుత్వం నష్టపోవలసి వస్తుందని తెల్పారు. ఇలాంటి వారిపైన తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా యాదాద్రిభువనగిరి జిల్లా వ్యాప్తంగా మట్టిమాఫీయాగాళ్లు రెచ్చి పోయి దాడులకు దిగుతున్న సందర్భాలు కొకొళ్లలు. ఈ కార్యక్రమములో దళిత మోర్చా జిల్లా ప్రదాన కార్యదర్శి బుగ్గ దేవేందర్ పాల్గోన్నారు.

# సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

నేరుడుచర్ల, మేజర్‌న్యూస్ ః రైతుల, కార్మికుల హక్కులను కాలరాస్తూ డబ్ల్యూటివో ఆదేశాల మేరకు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ భారత్ డబ్ల్యూటీవో నుండి బయటికి రావాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో సోమవారం నేరడుచర్ల ప్రధాన కూడలిలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వాసపల్లన్న, సయ్యద్ హుస్సేన్, వాసా కరుణాకర్, మరియమ్మ, సత్తక్క, పావని తదితరులు పాల్గొన్నారు.



# అన్నం పెట్టే రైతుల ఉసురు తీస్తున్న కేంద్ర ప్రభుత్వం

## మేక అశోక్ రెడ్డి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర కల్పించి రైతు చట్టాలను పూర్తి స్థాయిలో రద్దు చేయాలని డిల్లీ సరిహద్దుల్లో ఉద్యమిస్తున్న రైతులపై పోలీసు కాల్పులు నిరసిస్తూ మండల కేంద్రంలో సిపియం-రైతు సంఘం ఆద్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం రైతుల సమస్యలు పరిష్కరించాలని, ఉద్యమించిన రైతులపై నిర్బంధాలు మోపి ఎడువందల యాబై రైతుల మరణాలకు కారణమైన కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చి వాటిని విస్మరించగా మళ్ళి రైతులు బిజేపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నారని, ఆయన అన్నారు. రాజ్యాంగ బద్దంగా హక్కులకోసం ఉద్యమిస్తున్న రైతులు రాకుండా ముళ్ళ కంచెలతో, బారి కేడ్ లతో, రోడ్లపై మేకులు కొట్టి అడ్డుకోవడం సరికాదని, హర్యానా పోలీసు బలగాలతో కాల్పులు జరపగా శుభకరన్ సింగ్ అనే యువ రైతు ప్రాణాలు కోల్పోయారన్నారని, పోరాటం చేస్తున్న రైతులతో చర్చించి సమస్యలు పరిష్కరించకుండా ప్రాణాలు తీయడం ఎంటని, ఆయన ప్రశ్నించారు. మరణించిన యువ రైతుకు యాబై లక్షలు చెల్లించి గాయపడిన రైతులందరిని ఆదుకొని పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, విద్యుత్ సంస్కరణ చట్టాన్ని ఉపసంహరించుకుని ఎం.ఎస్ స్వామినాథన్ కమీషన్ సిఫారసులు అమలు చేయాలని, గత సంవత్సరం ప్రకటించినట్లుగా రైతు చట్టాలను పూర్తిస్థాయిలో రద్దు చేయకపోతే రైతు ఉద్యమం మరో స్వాతంత్రోద్యమంగా మారుతుందని, మేక అశోక్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య, సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వైస్ యంపిపి నాగటి ఉపేందర్, రైతు సంఘం మండల కార్యదర్శి బొయిని ఆనంద్, మండల నాయకులు గాదె నరేందర్, మీర్ ఖాజా అలీ, కందుల హనుమంతు, యంపిటిసిలు బడుగు రమేష్, ఎర్రోళ్ళ లక్ష్మమ్మ, పిట్టల శ్రీనివాస్, పులి భిక్షం, మునికుంట్ల లెనిన్, బావండ్లపల్లి సత్యం, అంతటి సత్తయ్య, బండ జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 28 నుండి మార్చి 19 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు

## పరీక్ష కేంద్రం పరిధిలో 144 సెక్షన్

## నిమిషం ఆలస్యం అయితే పరీక్ష కేంద్రానికి నో ఎంట్రీ



రామన్నపేట, మేజర్ న్యూస్ : ఇంటర్మీడియట్ పరీక్షలు ఈనెల 28వ తేదీ నుండి వచ్చే నెల 14వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపరింటెంటెట్ శివకోటి, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ ఏ.మురళి సోమవారం తెలిపారు. పరీక్షలకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరం 28న, ద్వితీయ సంవత్సరం 14 నిర్వహించే పరీక్షలకు 289 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు, ఆయన తెలిపారు. ప్రథమ సంవత్సరం 138, ద్వితీయ సంవత్సరం 151 మంది విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, 8:45 గంటల వరకు విద్యార్థులు కేంద్రాల్లోకి చేరుకోవాలని, ఏ.మురళి తెలిపారు.

# స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 28,18,641.

# ఎంపీడీవో ప్రభాకర్‌కు ఆత్మీయ వీడ్కోలు అభినందన సభ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : గత నాలుగు సంవత్సరాలుగా యాదగిరిగుట్ట ఎంపీడీవోగా ఎన్నో విశేష సేవలు అందించిన కే.ప్రభాకర్ రెడ్డికి యాదగిరిగుట్ట ఎంపీడీవో కార్యాలయంలో, బదిలీపై వెళ్తున్న ఎంపీడీఓ ప్రభాకర్‌కు ఆత్మీయ వీడ్కోలు సన్మాన సమావేశం సోమవారం నాడు యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. యాదగిరిగుట్ట ఎంపీడీవో తన విధులు నిర్వహించే సమయంలో ప్రభాకర్ రెడ్డి, అందరి మన్ననలు పొందుతూ, ప్రతి ఒక్కరితో స్నేహ పూర్వకంగా మెలిగే వారని, అటువంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని అన్నారు. ఎంపీపీ, చీర శ్రీశైలం, పలు గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ వారితోపాటు కలిసి పని చేసినందుకు మేము చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తోటకూర అనురాధ, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే తనయుడు వేముల విపుల్ జన్మదిన వేడుకలు



రామన్నపేట, మేజర్ న్యూస్ : రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తనయుడు వేముల విపుల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా సుభాష్ సెంటర్ వద్ద కేకు కట్ చేసి కాంగ్రెస్ కార్యకర్తలకు మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, ఎంపిటిసిలు ఎండి రెహమాన్, వనం చంద్రశేఖర్, నాయకులు కోట సుధాకర్, ఎండి కరీం, ఎండిఖదీర్, మేడి శంకర్,లవణం సాయి, గంగాపురం శంకర్, కేశవదాసు ఉదయ్, ఎండి అజార్, మోటే క్రాంతి,గొర్గె లింగస్వామి, బర్ల స్వామి, కృష్ణ,బుర్రి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హజ్రత్ జిందేశా మదార్ సాహెబ్ దర్గా షరీఫ్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన

# ముత్తు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ్ల రిజర్వాయర్ ఎదురుగా బైపాస్ రోడ్‌లో ఉన్న హజరత్ జిందేశా మదార్ సాహెబ్ దర్గా షరీఫ్ రెండవ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాల్ శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ ముత్తు ప్రత్యేక ప్రార్థన చేశారు. అనంతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కిషన్, కళ్యాణ్, శివ, దర్గా కమిటీ సభ్యులు, ముత్తావలి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య జాతర



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలో చీదేళ్లలో అంగరంగ వైభవంగా కొనసాగుతుంది.రెండు రోజులుగా జరుగుతున్న జాతరలో సోమవారం ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు సోమవారం రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ఇన్విటేషన్ కబడ్డీ క్రీడలు ప్రారంభమైనాయి, సోమవారం రాత్రి మినీ ఈవెంట్స్ నెల్లూరు వారిచే డాన్స్ బేబీ డాన్స్ ఆటపాటలు తిలకించడానికి ప్రజలు భారీ ఎత్తున తరలి వచ్చినారు. కోలాటాలు భాజ భజంత్రీలుతో చెట్ల ముకుందాపురం పురవీధులలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాములు భారీ ఊరేగింపు జరిగినాది. మంగళవారం నల్లబోలు వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టనున్నారు. రాత్రి 8 గంటలకు నటరాజ నృత్య కళానికేతన్ విజయవాడ వారి వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు. బుధవారం 8 గంటలకు రామన్నగూడెంలో అమ్మవారి ఊరేగింపు ఉంటుందని ఆలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి తెలిపినారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, రాజీవ్ గాంధీ, జాల సైదులు, కొట్టిపర్తి గోవిందు, కొండమీది పిచ్చయ్య, బిజీగా గోపి, తంగేళ్లపల్లి పాండయ్య, శంకరయ్య, గ్రామం వార్డు నెంబర్స్, ఆలయ కమిటీ మెంబర్స్, నూతన దేవాలయ నిర్మాణ కర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



సూర్య


# పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చల్లా తేజ, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జటంగి గణేష్‌లు కలిసి సుమారు15వేల రూపాయల విలువ కలిగిన స్టడీ మెటీరియల్, పరీక్ష ప్యాడ్‌లను, పెన్నులను అందించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి వార్షిక పరీక్షల్లో 10/10 జీపీఏ సాధించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు దోరెపల్లి అశోక్, గ్రామ ఎంపీటీసీ తండు రేణుక శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, రిటైర్డ్ ఎంఈఓ తండు సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి చిత్తలూరి నారాయణ, పన్నాల ఆశిరెడ్డి, జటంగి లింగస్వామి, జటంగి బుచ్చిబాబు, జటంగి వెంకన్న, రేణికుంట్ల రాజలింగం, జటంగి నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చనిపోయిన మిషన్ భగీరథ కార్మికురాలుకు డబ్బులు చెల్లించాలి

## పల్లా దేవేందర్ రెడ్డి ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి

నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ మిషన్ భగీరదలో పనిచేస్తున్న సింఘం పుష్పలత గత 8 నెలల క్రితం చనిపోయిన అనంతరం జివిపిఆర్ కంపెనీ ఇస్తానని చెప్పిన 8 లక్షల రూపాయల్లో కేవలం 6,00,000 మాత్రమే చెల్లించారని మిగతా రెండు లక్షల నేటికీ చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని తక్షణమే ఆ డబ్బులు ఇప్పించాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చనిపోయిన సింఘం పుష్పలత పిల్లలు కుటుంబ సభ్యులతో కలిసి ఏవో మోతిలాల్‌కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ పుష్పలత చనిపోయిన సందర్భంలో జివిపిఆర్ కంపెనీ వాళ్ళు మిషన్ భగీరథ ఎస్ఈ, డిఈ, ఎమ్మార్వోల సమక్షంలో 8 రూపాయలు పరిహారంగా చెల్లిస్తామని మాట ఇచ్చి నేటికీ అమలు చేయకపోవడం విచారకరమని అన్నారు. ఎప్పుడు అడిగినా రేపు మాపు అంటూ కాలం వెళ్లబుచ్చుచున్నారని ఆరోపించారు. పిల్లల తల్లితండ్రులు ఇద్దరు మిషన్ భగీరథ లోనే ఉద్యోగాలు చేస్తూ చాలీచాలని వేతనాలతో సరైన సమయానికి వేతనము రాక అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నారని ఆ చిన్నారి పిల్లల్ని ఆదుకోవాల్సిన బాధ్యత జివిపిఆర్ కంపెనీ పైనే ఉందనే పేర్కొన్నారు. కంపెనీ యాజమాన్యం మానవత్వం లేకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కేవలం 6 లక్షలు మాత్రమే చెల్లించి మిగతా డబ్బుల విషయంలో డ్రామాలాడుతున్నారని అన్నారు. తక్షణమే మిగతా రెండు లక్షల రూపాయల చెల్లించకపోతే కార్మికులందరూ ఏకమై సమ్మె చేపట్టాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఏవో మోతిలాల్ గారు అక్కడే ఉన్న మిషన్ భగీరథ ఎస్ఈతో మాట్లాడి కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి తక్షణమే డబ్బులు ఇప్పించాలని తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎండి జానీ, ఉయ్యాల రవి, సలీమ్, వేముల శేఖర్ కుటుంబ సభ్యులు సింగం లింగయ్య, చనిపోయిన పుష్పలత పిల్లలు సాన్విత, సాయి నందన్, సింగం వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# డబ్ల్యూటీవో నుండి భారత్ బయటికి రావాలి

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూటీవో) నుండి భారత్ బయటికి రావాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేయం) పిలుపులో భాగంగా తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన తెలియజేసి ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు అబుదాబిలో డబ్ల్యూటీవో సదస్సు ప్రారంభం కానున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా క్విట్ ఇండియా డే గా పాటిస్తున్నామని అన్నారు. రైతులకు మినిమం సపోర్ట్ ప్రైస్ (ఎంఎస్‌పి) మంజూరు చేయకుండా భారత ప్రభుత్వాన్ని బలవంతం చేయడంతో పాటు సబ్సిడీల ప్రయోజనాలకు నేరుగా బదిలీ చేయాలని వాదించడం ద్వారా పిడిఎస్ను ఉపసంహరించుకోవాలని డబ్ల్యూటీవో ఒత్తిడి చేస్తుందని ఆరోపించారు. ఈ రెండు ప్రతిపాదనల వల్ల రైతులు, పేద ప్రజలు, ఆహార భద్రతతో పాటు దేశ సౌర్వభౌమత్వానికి ప్రమాదకరమని హెచ్చరించారు. ఢిల్లీ సరిహద్దులు ఆందోళన చేస్తున్న రైతుల ట్రాక్టర్లను పోలీసులు దగ్ధం చేసి దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. నిరసనలో మృతి చెందిన వారికి రూ.కోటి నష్టపరిహారం పాటు ధ్వంసమైన 100 డాక్టర్ల మరమ్మత్తుల ఖర్చులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దిగి రాకుంటే మార్చి 14న చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి కూసు సైదులు, సామ దామోదర్ రెడ్డి, అచ్చయ్య, ఉప్పుల పరమేశు, బాణాల మధుసూదన్ రెడ్డి, తొట్ల అన్వేష్, బాణాల విజయ రెడ్డి, బాణాల నర్సిరెడ్డి, లింగయ్య, ప్రవీణ్, ఉప్పుల శంకర్, నవీను పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయంగా బియ్యం అందజేత



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని యడవల్లి గ్రామానికి చెందిన నెల్లుట్ల రాములమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా సోమవారం తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమల రావు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక క్వింటా బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు వెంకన్న, మాజీ రైతు కో ఆర్డినేటర్ తూముల వెంకటేశ్వర్ రావు, మాజీ వార్డు మెంబర్ గాజుల ఉపేందర్, సీనియర్ నాయకులు బొడ్డు సూరయ్య, బొడ్డు లక్ష్మయ్య, నెల్లుట్ల మల్లయ్య, నెల్లుట్ల సోమయ్య, పిట్టల జానయ్య, బంటు శ్రీనివాస్, బంటు సంతు, గాజుల ఆంధ్రయ్య, గాజుల వెంకటేశ్వర్లు, గాజుల అమృతయ్య, గాజుల సుందరయ్య, గాజుల మధు, ప్రవీణ్, బయ్య లింగయ్య, వెంకన్న పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన శ్రీరామ ఎల్లయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని ఎంపిటిసి గాడుదుల రజిత లింగరాజు యాదవ్ ఆర్థిక సహా



యంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ గాడుదుల అవిలయ్య, మాజీ వార్డు సభ్యులు శీలం నారాయణ, రామస్వామి, ఇరుగు నారాయణ, అంజయ్య, మధుసూదన్, లింగన్న, మోజేష్, నాగరాజు, సతీష్, నరేష్, మహేందర్, మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ నాయకులు పనిచేయాలి

## – గుమ్ముల మోహన్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జహంగీర్ బాబా ఆధ్వర్యంలో మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రతి గడపకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలనీ ప్రజలకి వివరించి గెలుపే లక్ష్యంగా సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. అధ్యక్షులు రాజారమేష్, పార్లమెంట్ ఇంచార్జి రాంసింగ్, మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో డోర్ టూ డోర్ కాంగ్రెస్ పార్టీ అమలుచేస్తున్న 2 గ్యారంటీ పథకాలు అమలు చేయబోయే మిగతా 4 గ్యారంటీ పథకాలు ప్రజలకి వివరించాలని బూత్ స్థాయి నుండి యూత్ కాంగ్రెస్ బలోపేతం చేయాలని సూచించడం జరిగింది మరియు రానున్న వారం రోజుల్లో నల్గొండ అసెంబ్లీకి సంబంచిన యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కమిటీ పట్టణ కమిటీ మండల కమిటీలని పూర్తి స్థాయిలో నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్ రూమ్ యూత్ కాంగ్రెస్ ఇంచార్జి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్, పార్లమెంట్ ఇంచార్జ్ రామ్ సింగ్, నల్గొండ పట్టణ అధ్యక్షులు గాలి నాగరాజు, నల్గొండ మండలం అధ్యక్షులు కొప్పు నవీన్ గౌడ్, టౌన్ జనరల్ సెక్రటరీ మంచికంటి సిద్దార్థ, శంకర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ సెక్రటరీ వంశీ, నందిని, అజరుద్దీన్, ఇర్ఫాన్, రబ్బానీ, బాసీత్, దాసరి విజయ్, గౌని నరేష్, పవన్ కుమార్, సోషల్ మీడియా ఇంచార్జ్ సుల్తాన్, ఎన్ఎస్‌యుఐ అసెంబ్లీ అధ్యక్షులు సాయిరాం, ఇంతియాజ్, వినయ్, కడారి లోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉదయకాల గొలుసు ప్రార్ధనలు

భువనగిరి(ఆలేరు), మేజర్‌న్యూస్ ః ప్రభువైన యేసుక్రీస్తుకు మహిమయి, ఘనతయినకు మహిమ కలుగునట్లు ఆలేరు పట్టణంనకు చెందున దైవజనులు ఉదయకాల గొలుసు ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రభువైన యేసు క్రీస్తును ప్రార్దిసు ఇహలోకంలో మానవుపుడు ప్రభువు నామమున జీవించాలని, ఇతరులకు సుమాకృత కలిగి ఉండాలని ప్రార్దించారు. ఈ ప్రార్ధనలలో దైవజనులు పాల్గొన్నారు.



### రామన్నపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు

## ఏటెల్లి శ్రీనివాస్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో ప్రమాదానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న, రామన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సూర్య ప్రభం జనం ఎడిటర్ ఏటెల్లి శ్రీనివాస్‌ను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం ఆయన నివాసానికి విచ్చేసి శ్రీనివాస్‌ను పరామర్శించి ప్రస్తుత ఆరోగ్యవివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, పున్న జగన్మోహన్, మందడి రవీంద ర్ రెడ్డి, మందడి ప్రభాకర్ రెడ్డి, గుత్తా నర్సింహారెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, జెల్లా వెంకటేశం, ఎంపీటీసీలు ఎండి రెహాన్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి అక్రమ్, గొలుసుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ధ్యేయం

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని గ్రామాల అభివృద్దే ధ్యేయంగా కృషి చేస్తానని, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం మండలంలోని ఉత్తటూరు గ్రామంలో ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి అనంతరం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనం తరం గ్రామంలో నూతనంగా నిర్మించిన వాటర్ ప్లాంట్, పాల ఉత్పత్తి దారులసహ కార సంఘం నూతన భవనం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు, గంగుల వెంకట్ రాజీరెడ్డి, పున్న జగన్మోహన్, జినుకల ప్రభాకర్, మందడి ప్రభాకర్ రెడ్డి, జెట్టి బాలమల్లు, పోనుగోటి వెంకటేశ్వరరావు, కోళ్ళరామకృష్ణ, లింగస్వామి, పోతుల మశ్చగిరి, తానేష తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆపన్న హస్తం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండంలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన ఆవనగం టి.పిచ్చయ్య(75) అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా వారి యొక్క కుటుంబ సభ్యులకు గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి తరపున వారి తండ్రి ఎడ్ల సుదర్శన్ రెడ్డి, ఆవగంటి పిచ్చయ్య మృతదేహాన్ని సందర్శించి మృత దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను 5వేల



రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పదవిలో ఉన్నా లేకున్నా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ఎడ్ల మహేం దర్ రెడ్డి తన వంతు సహాయం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పున్న వెంకటేశం, కార్యదర్శి పిట్ట మహేందర్ రెడ్డి, వనం సత్తయ్య, ఎడ్ల కృష్ణారెడ్డి, కర్రె రమేష్, నకిరేకంటి ఎల్లయ్య పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండంలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన ఆవనగం టి పిచ్చయ్య(75) అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా వెల్లంకి గ్రామ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఆవనగంటి పిచ్చయ్య మృత దేహాన్ని సందర్శించి మృత దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించి, కుటుం బ సభ్యులకు 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. తిమ్మాపురం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వారి కుటుంబానికి ఎల్లపుడు అండగా ఉంటామని, ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్లంకి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిటిపాముల పెద్దలు, కార్యదర్శి నిమ్మల మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచబోయిన పరమెష్, గుంటోజు మధు చారి, ఆవనగంటి ప్రవీణ్, సాగర్ల సైదులు, ఆవనగంటి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## గొడకొండ్ల ఉరుసు కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు







చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల పరిధిలో గల గొడకొండ్ల గ్రామంలోని 2వ హజ్రత్ జిందేషా మదార్ సాహెబ్ దర్గ షరిప్ కార్యక్రమం లో వివిధ పార్టీల నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అంగిరేకుల శ్రీకాంత్, ఖలీల్ బేగ్, మధార్, పాల్గొన్నారు. అదేవిధంగా ఈ ఉర్సు కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్, కొండూరు శ్రీనివాస్, మామిడి పరమేష్, టిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## కార్మికుల సంక్షేమమే లక్ష్యం

### రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో విద్యు త్ శాఖ యూనియన్ సమావేశం జరిగినది. కార్మికుల సంక్షేమ లక్ష్యంగా ఐఎన్టీ యూసీ నిరంతరం పని చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇనుగాల శ్రీధర్ అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలో ఐఎన్టీయూసీ అనుబంధ విద్యుత్ శాఖ 327 యూనియన్ సమావేశం జరిగింది. సందర్భంగా ఎస్పీడీసీఎల్‌కు చెందిన సబ్ స్టేషన్ ఆపరేటర్లు, మీటర్ రీడర్లు 327 యూనియన్‌లో చేరారు. జిల్లా రీజినల్ ప్రెసిడెంట్ మోత్కూరి ఐలయ్య, కుసంగి శ్రీనివాస్ సంయుక్త అధ్యక్షుడు జరిగిన సమావేశంలో జి.రమేష్, ఎస్ సతీష్ రెడ్డి, రామచంద్రారెడ్డి, బాలరాజు, మహేందర్ రెడ్డి, ఐలేష్, కిరణ్, ఎం.రమేష్, ఎస్.పాండు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ జూనియర్ కళాశాల పై చర్యలు తీసుకోవాలని ఏవోకి వినతి

### ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు



దేవరకొండ, మేజర్‌న్యూస్ ః ప్రైవేట్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ ఆఫీసులో ఏవోకి వినతిపత్రం అందించారు. ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వకుండా ఫీజుల పేరుతో దోపిడి చేస్తూ పరీక్షల ముందు విద్యార్థులను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్న ప్రైవేటు జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వలమల్ల ఆంజనేయులు, ముదిగొండ మురళీకృష్ణ జిల్లా నాయకులు కురుపాటి పరమేష్ ఇస్కిల్ల మహేందర్, బి సాయి, కె అజయ్, ఐ సైదులు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లింగ బసవేశ్వర స్వామికి వెండి గొడుగు బహుకరణ



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని పడమటిసోమారం గ్రామంలో గల శ్రీ లింగ బసవేశ్వర స్వామి వారికి పడమటిసోమారం గ్రామానికి చెందిన ఎన్ఎఫ్‌సీ కౌన్సిలర్ బొమ్మగోని రమాదేవమహిపాల్ గౌడ్ దంపతులు స్వామి వారికి దాదాసు 6లక్షల విలువ గల వెండి గొడుగును ఆలయ చైర్మన్ సందిగారి బస్వయ్య,ఈఓ నరేందర్ రెడ్డిలకు అందజేశారు.అనంతరం దాతలకు ఆలయ కమిటి సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఆలేటి బలరాం,ఆల్వా గోపాల్ రెడ్డి,వంటల శ్రీశైలం,నడి కుడి వెంకటేష్,బుర్రి శివలింగం,గొరికంటి సుజాత,రాంసింగ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆలేటి రాంకొండల్,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఆల్వా రామకృష్ణ రెడ్డి,బద్దం అంజయ్య,తంతరపల్లి ప్రదీప్,చందు,మల్లేష్,గండు రాజు,తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్ ఫౌండేషన్ సహకారంతో క్విజ్ పోటీలు

– మాధూరి



భువనగిరి(ఆలేరు) మేజర్‌న్యూస్ః ఆలేరు పట్టణంలోని వెంకటేశ్వర డిగ్రి కళాశాల మరియు గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో పిఆర్ ఫౌండేషన్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివి శ్యాంసుందర్ రావు సహకారంతో భారత ప్రదాని నరేంద్రమోడీ పై జరుగుతున్న క్విజ్ పోటీలను యాదాద్రిభువనగిరి జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధూరి విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాటలాడుతు కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ మరియు అర్ధిక పథకాలను విద్యార్ధులకు అవగహన కల్పించడం మరియు రానున్న రోజులలో విద్యార్ధులు మంచి మర్గాంలో పయనింప చేయుటకు ఈ క్విజ్ పోటీలు ఉపయోగపడుతాయని అన్నారు. అనంతరం క్విజ్ పోటీలలో బహుమతులు అందుకున్న వారికి ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో ఆలేరు పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్,పులిపాక మహేష్, మంగు నరసింహరావు, గణేష్,నరేష్,కళాశాల విద్యార్ధులు పాల్గోన్నారు.

# చైర్‌పర్సన్ సామినేని ప్రమీల రమేష్ దంపతులకు ఘన సన్మానం

## 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి సయ్యద్ బాబా





కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ సయ్యద్ బాబా ఆధ్వర్యంలో చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ దంపతులను ఘనంగా సన్మానించారు. సయ్యద్ బాబా ఆధ్వర్యంలో వార్డులో పర్యటించారు. వార్డులో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎర్నేని బాబు, షేక్ మదార్, పెండెం వెంకటేశ్వర్లు, గుండపునేని నాగేశ్వరరావు, స్వామి నాయక్, రమా నిరంజన్ రెడ్డి, సుశీల రాజు, ఖాజా మొయినుద్దీన్, ఉమా పుల్లయ్య, తాహెర్ , నాగేశ్వరరావు, గురవయ్య, సుబాన్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మందుల సామేలు

తిరుమలగిరి మండల మేజర్ న్యూస్ః తిరుమలగిరి మండలం మొండి చింత తండాలో సోమవారం ఎమ్మెల్యే మందుల సామేలు కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ మేరకు తండావాసులు గుండెపురి గ్రామానికి వెళ్లేందుకు రొడ్డు సరిగా లేదని తెలపడంతో సీసీ రోడ్లు వేయిస్తానని మాట ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతానని అన్నారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకన్న యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వృద్దురాలి మృతి



చివ్వెంల మేజర్ న్యూస్ః మున్సిపాలిటీ పరిధిలోని దురాజ్పల్లి కూడలి వద్ద సోమవారం వృద్దురాలు రోడ్ క్రాస్ చేస్తుండగా ఉదయం 6 గంటలకు దురాజ్‌పల్లి గ్రామానికి చెందిన పొనుగోటి రుక్కమ్మ వయసు 60. అను ఆమె దురాజ్‌పల్లి గ్రామంలో జాతీయ రహదారిపై టిఎస్08యుఎల్2630 నెంబర్ గల కారు డ్రైవర్ విజయవాడ వైపు నుండి హైదరాబాద్ వైపుకు తన కారును అతివేగంగా నడుపుకుంటూ వచ్చి సదరు రుక్కమ్మను టకరించి వెళ్లిపోగా త లకు, కాళ్లకు, చేతులకు ఇతరచోట్ల బలమైన గాయాలై అక్కడికక్కడే చనిపోయిందని ఫిర్యాదు. కూతరు మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినది.

# మత్స్యకార సొసైటీల బలోపేతానికి కృషి

## నియోజకవర్గ వర్గాల వారీగా సమావేశాల నిర్వహణ

## జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్





చివ్వెంల మేజర్ న్యూస్ః జిల్లాలో మత్స్యకారుల బలోపేతానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో మత్స్యశాఖ అధికారి రూపేందర్ సింగ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా బ్యాంక్ రుణాలు మంజూరుకు సంఘ ప్రతినిధులు, బ్యాంక్ అధికారులను సమన్వయం చేయాలని సూచించారు. ఎక్కడా కూడా చెరువులు కబ్జాలు కాకుండా ఆయా మండలాల తహశీల్దార్లు, ఎంపిడీఓలు, పంచాయతీ అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘాల ఛీఫ్ ప్రమోటర్ బి. శ్రీనివాస్, వివిధ మండలాల సొసైటి అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఆక్రమణల తొలగింపు

## జిల్లా కలెక్టర్ ఆదేశాలతో

## చర్యలు చేపట్టిన అధికారులు

కోదాడ, మేజర్ న్యూస్ : ఖాళీస్థలం కనిపిస్తే కబ్జా అనే శీర్షికతో సూర్య దినపత్రికలో వచ్చిన కథనానికి అధికార యంత్రాంగం స్పందించింది. లక్ష్మీపురం కాలనీలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. దీనితో అధికారులు ప్రదేశముపైకి వచ్చి





ఆక్రమణలను తొలగింపజేశారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృాఎతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృాఎతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు.

# అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి



హుజూర్ నగర్ మేజర్ న్యూస్ః అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టె నాగరాజు అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ తహసిల్దార్ నాగార్జున రెడ్డికి ప్రైవేట్ టీచర్లకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని వినతిపత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఉత్తమ్‌కుమార్ రెడ్డిని కలిసి ప్రైవేట్ టీచర్లరో కనీసం 60 శాతం మందికి పైగా ఇండ్లు లేవని, చాలీ చాలని జీతాలతో జీవితం కొనసాగిస్తున్నారని ప్రైవేట్ టీచర్ల సమస్యలను తెలియజేసి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని కోరగా వారు స్పందించి న్యాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మన్నెం నాగరాజు, సహాయ కార్యదర్శులు విజయ్ కుమార్, నాగశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# కోటి యాభై లక్షలతో షాదీఖాన భవనం పనులు ప్రారంభం



మేళ్లచెరువు మేజర్ న్యూస్ః మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటీవల ముస్లిం మైనారిటీ సోదరులకు కోటి యాభై లక్షల రూపాయలతో షాదీఖాన భవనం మంజూరు చేసినారు. ఈ రోజు అందుకు సంబంధించిన పనులు ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి శ్రీ పద్మ గోవిందరెడ్డి, పి మల్లిఖార్జున్, ముస్లి మైనారిటీ మండల అధ్యక్షులు షేక్ నాగులు మీరా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ ప్రకాష్‌కు కాంగ్రెస్ ఎస్సీ సెల్ సన్మానం



నేరుడుచర్ల మేజర్ న్యూస్ః నేరే డుచర్ల మున్సిపాలిటీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన బచ్చులకూరి ప్రకాశ్‌ను సోమవారం హుజూర్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుక్కల నాగరాజు ఆధ్వర్యంలో శాలువాకప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూట్యూరి భార్గవ్ సైదులు, టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కస్తాల సైదులు, మఠంపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒంటెపులి శ్రీను, సిద్దపంగ ఆర్కె, పెదపంగ అజయ్, వార్డు కౌన్సిలర్ రణపంగ నాగయ్య, సోషల్ మీడియా కన్వీనర్ సంకబుడ్డి సురేష్, గుడికి సైదులు, బొమ్మకంటి మట్టయ్య, కొదమగుండ్ల నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# సోమప్ప దేవాయలంలో ఉత్సవాలను పరిశీలించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు



నేరుడుచర్ల మేజర్ న్యూస్ ః సోమారం గ్రామపంచాయతీ పరిధిలోని చారిత్రాత్మక సోమప్ప దేవాలయంలో మార్చి 8న మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే ఉత్సవాల ఏర్పాట్లను సోమవారం ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పరిశీలించారు. శివరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయం ఆవరణలో శామియానాలు తాగునీరు ఏర్పాటు , ద్విచర్లవాహనాల పార్కింగ్, వివిధ దుకాణాల ఏర్పాటు, బురుగుల తండా నుండి సోమప్ప ఆలయం వరకు ట్రాఫిక్ స్తంభించకుండా నివారణ మూసీ నదిలో పుణ్య స్నానాలు చేసే విధంగా ఏర్పాట్లను పర్యవేక్షించారు. పర్యవేక్షించిన వారిలో కొనతం చిన్న వెంకట్ రెడ్డి, ఎస్ఐ రవీంద్ర నాయక్, రాచకొండ రామ్మోహన్‌రావు, పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలో గోల్డ్‌మెడల్ సాధించిన సహస్ర జట్టు







నేరుడుచర్ల, మేజర్‌న్యూస్ ః సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం ముకుందపురం గ్రామానికి చెందిన ఏశమల్ల చంద్రమోహన్ కుమార్తె ఏశమల్ల సహస్ర సారథ్యంలో తెలంగాణ బేస్‌బాస్ జట్టు జాతీయస్థాయి పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించింది. బీహార్ రాష్ట్రం పాట్నాలో ఆదివారం జరిగిన 41వ జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీల్లో సహస్ర విశేష ప్రతిభ చాటి తెలంగాణ జట్టును ప్రథమ స్థానంలో నిలిపి ప్రశంసలు పొందింది. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చాటినందుకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. సహస్ర హైదరాబద్, హయత్‌నగర్‌లోని శ్రీ వశిష్ట జూనియర్ కాలేజీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతుంది. సహస్ర జట్టు మరిన్ని విజయాలు సాధించి పతకాలు కైవసం చేసుకోవాలని పలువురు కోరారు.

# ఫోన్‌పై ద్వారా అన్నదాన నిర్వహణ కై ఆర్థిక సహాయం చేయండి

మేళ్లచెరువు మేజర్ న్యూస్ః శ్రీశ్రీ గోవిందబాండ ప్రసాధశాల ఆధ్వర్యంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా 8-3-2024 నుండి 12-3-2024 వరకు ఐదు రోజులు గ్రామ పెద్దలు, ప్రజలు , వివిధ గ్రామాలలో ఉన్న భక్తుల యొక్క సహాయ సహకారాలతో అన్నదానము నిర్వహించడం జరుగుతుంది. ఇటి కార్యక్రమమునకు ఫోన్‌పై ద్వారా ఆర్థిక సహాయం చేయగలరు. ఫాన్‌పే నంః 9640741500.

# 29న జరిగే విజయ సంకల్ప బస్సు యాత్రను విజయవంతం చేయండి

## బిజెపి జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి



నేరుడుచర్ల, మేజర్‌న్యూస్ ః బీజేపీ ప్రతిష్టాత్మకంగా తెలంగాణలో నిర్వహిస్తున్న విజయసంకల్ప బస్సు యాత్ర హుజూర్‌నగర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ అంబళ్ల గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మూడు మండలాల పరిధిలో జరిగిన సన్నాహక సమావేశానికి అతిథులుగా బొబ్బ భాగ్యరెడ్డి, చల్లా శ్రీలత రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో పోకల వెంకటేశ్వర్లు, కొత్తూరు వెంకటేశ్వర్లు, విస్తారక్ సతీష్, పార్తనబోయిన విజయ్ కుమార్, సత్యానారాయణ రెడ్డి, విజయ్‌భాస్కర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ పీఏసీఎస్ చైర్మన్‌గా ఓరుగంటి శ్రీనివాసరెడ్డి









కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : కోదాడ పీఏసీఎస్ చైర్మన్‌గా ఓరుగంటి శ్రీనివాసరెడ్డి సోమవారం భాధ్యతలు స్వీకరించారు. డీఎస్ఓ పద్మ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా డైరెక్టర్ల ఆమోదంతో ఓరుగంటి శ్రీనివాసరెడ్డిని చైర్మన్‌గా ఎన్నుకున్నారు. అనంతరం శ్రీనివాసరెడ్డిని పలువురు అభినందించారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్లు ఇందిర, పద్మజ, రవికుమార్, వైస్ చైర్మన్ బుడిగం నరేష్, ముత్తవరపు పాండురంగారావు, వంగవీటి రామారావు, వరప్రసాద్ రెడ్డి, ఆవుదొడ్డి ధనమూర్తి, డైరెక్టర్లు శిరంశెట్టి వెంకటేశ్వర్లు, పార్వతి, కమతం వెంకటయ్య, ప్రభాకర్‌రావు, గుజ్జ బాబు, గోబ్రా, శెట్టి శ్రీనివాసరావు, చంద్రమౌళి, సీతారామయ్య, రమాదేవి, నలజాల శ్రీనివాసరావు, సీఈఓ మంద వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని, గ్రామాలన్నీ సస్యశ్యామలమవుతాయని అన్నారు. గ్రామస్తులు హైవే రోడ్డు నుండి ఎస్సీ కాలనీ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్,తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ యాదవ్, నాయకులు గుర్రం సత్యనారాయణ, జలగం యోగానందం, నారగాని యాక స్వామి, పిఎసిఎస్ డైరెక్టర్ పసుల వెంకన్న యాదవ్, లింగాల వెంకన్న, డాక్టర్ కృష్ణయ్య, అనంతుల నాగలింగం, లింగాల రాములు గౌడ్, ఇంజమూరి అప్పయ్య, అబ్బాస్, జనార్ధన్, లింగయ్య, ఎంపీడీవో సునీత, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీఓ శశికళ, పంచాయతీ కార్యదర్శి సత్యవతి పాల్గొన్నారు.

# పాలెం పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



హాలియా, మేజర్‌న్యూస్ : ఎం.పి.పి.ఎస్ పాలెంలో స్వపరిపాలన దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలలోని విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత విద్యాధికారులుగా, ఉపాధ్యాయులుగా వేషధారణలో చాలా అలరించారు. వారు ఒక్క రోజే ఉపాధ్యాయ వృత్తి యొక్క గొప్పతనాన్ని తెలుసుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు తరగతి గదిలో ఎలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారో తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్‌గా తెలకపల్లి హిమబిందు, మండల విద్యాధికారిగా బతుల రూపిని, హెచ్.ఎం.గా గుండెబోయిన గణేష్ వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దెల ప్రసాద్ మాట్లాడుతూ మీరు ఇంకా ముందు, ముందు మంచిగా చదువుకొని మంచి ఉన్నతమైన ఉద్యోగాలలో స్థిరపడాలని, కేవలం ఉద్యోగమే కాదు, సంఘ సేవ కూడా చేయడం అలవర్చుకోవాలని, మిమ్ములను ఎంతో కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులను కూడా మంచిగా చూసుకోవాలని కోరినారు. సమాజంలో మంచి వ్యక్తులుగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కన్నెబోయిన వెంకన్న, సోమగాని శ్రీనివాస్, విద్యా వాలంటీర్ నాగమణి మహేష్, ఎస్.ఎం.సి మాజీ చైర్మన్ కోటేష్ అంగన్వాడీ టీచర్ కే.జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాలువల పనులు వేగవంతం చేస్తాం

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాలువల పనులు వేగవంతం చేస్తామని, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం రామన్నపేట ఎంపిడిఓ కార్యాలయంలో పిల్లాయిపల్లి, ధర్మరెడ్డి కాలువ పనుల పై అధికారులతో జరిపిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడారు. 2014 సంవత్సరంలో తను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నిధులు విడుదల చేశామని, అక్కడక్కడ కాలువ నిర్మాణంకు భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కాలువ నిర్మాణంకు అందరు సహకరించాలని ఆయన కోరారు. సంవత్సరం లోపు పూర్తి చేసుకుందామని, ఆయ గ్రామాల్ల రైతులు నుండి పలు అభిప్రాయాలు సేకరించారని, సేకరణ చేసిన అభిప్రాయాలను నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు పోగింలేటి శ్రీనివాస్ రెడ్డి వద్దకు తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని, ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నీటి పారుదల శాఖ డిఈలు, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, విఠలేశ్వర్, రామన్నపేట తహసిల్దార్ లాల్ బహదూర్, చిట్యాల తహసిల్దార్, కృష్ణా, ఎంపిడిఓలు, భూక్యా యాకూబ్ నాయక్, విజయలక్ష్మి, ఐబీ ఏఈలు, రాధ, సుజాత, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్గొండ 2పార్లమెంటు సీట్లను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించుకుంటాం

## నూతన వ్యవసాయ కార్యాలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మందుల సామెల్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ఉమ్మడి నల్లగొండ రెండు పార్లమెంటు సీట్లను లక్ష ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలిపించుకుంటుందని స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ ధీమా వ్యక్తం చేసినారు. సోమవారం మండల కేంద్రంలో 72 లక్షల విలువ గల, నూతన వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడినారు. రైతుల పండించిన ధాన్యాన్ని రానున్న రోజులో వ్యవసాయ శాఖ ద్వారా కొనుగోలు చేసి, రైతుకు భరోసా కల్పించాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్‌ను ముఖ్యమంత్రి చేస్తానని కేసీఆర్ ముందే చెబితే కనీసం 9 స్థానాలు కూడా రాకపోయేదని దుయ్యబట్టారు. పార్లమెంట్ ఎన్నికల వరకు టిఆర్ఎస్ పార్టీలో ముఖ్య నేతలు అంతా కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. పూర్తిగా ఖాళీ అవడం ఖాయం అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని అన్నారు. వాటి నాయకులు కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేసి రానున్న నల్గొండ భువనగిరి పార్లమెంటు స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో 14 స్థానాలు గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి 500 కు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లు ఉచిత కరెంటును ప్రియాంక గాంధీ చేతుల మీదుగా పథకాలను ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం శాలిగౌరారం గ్రామానికి చెందిన ఉపేందర్ కుమార్తె వివాహానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డివిజనల్ అధికారి కే.నాగేశ్ శర్మ, తుంగతుర్తి వ్యవసాయ శాఖ అధికారి సురేష్, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, ఓరుగంటి సత్యనారాయణ, పెండం రామ్మూర్తి మడ్డి కృష్ణమూర్తి, రాంబాబు, గంగరాజు యాదవ్, కటకం వెంకటేశ్వర్లు, కటకం సూరయ్య ముత్యాల వెంకన్న, మాజీ మార్కెట్ చైర్మన్ పులుసు యాదగిరి గౌడ్ పాల్గొన్నారు.

# పదోన్నతులకు తొలగిన ఆటంకం

## టిఎస్‌యుటిఎఫ్ నల్గొండ జిల్లా కమిటీ హర్షం

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఎన్నో రోజులుగా ఆతృతగా ఎదురు చూస్తున్నా ఉపాధ్యాయ లోకానికి హైకోర్టు స్టే వేకేట్‌తో ఆశలు చిగురించాయి. సోమవారం హైకోర్టులో మల్టీజోన్ 2 ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల కేసులో సుదీర్ఘ వాదనల అనంతరం స్టే వెకేట్ చేయటానికి న్యాయమూర్తి అంగీకరించారు. లోగడ ఇచ్చిన షెడ్యూల్‌నే కొనసాగించి పదోన్నతులు కల్పించాలని అడ్వకేట్ రాంగోపాలరావు కోరారు. ఏది ఏమైనా మల్టీ జోన్ 2 పదోన్నతులకు పట్టిన గ్రహణం వీడినందుకు టిఎస్‌యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేస్తున్నది. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత గౌరవ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకత్వం అడ్వకేట్ జనరల్‌ని కలిసి పదోన్నతుల పై ఉన్న కేసు పై స్టే వేకేట్ చేయడానికి చాలా కృషి చేసినందుకు వారికి టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు పెరుమాళ్ళ వెంకటేశంలు వారికి ధన్యవాదాలు తెలియజేసారు. స్టే వేకేట్ అయినందున ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే నిలిచిపోయిన ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను చేపట్టాలని విద్యాశాఖ అధికారులను టిఎస్ యుటిఎఫ్ కోరుతున్నది. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

